Office Of The Advisor (communications)
Govt. Of Andhra Pradesh

PRESS RELEASE

## స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై

# రూ.700 కోట్ల వడ్డీ రాయితీ మంజూరు

### ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి జూలై 13 : రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు బకాయి ఉన్న వడ్డీ రాయితీ విడుదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఆదేశాలు జారీ చేశారు. 2015–16 సంవత్సరానికి సంబంధించి ఈ మేరకు రూ. 700 కోట్ల మేర వడ్డీ రాయితీని గ్రామీణ, పట్టణ ప్రాంత స్వయం సహాయక సంఘాలకు విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని 7 లక్షల స్వయం సహాయక సంఘాలకు లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్ర ఆదాయ వ్యయాలపై ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, సంబంధిత అధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు.

2014 వ సంవత్సరం నుంచి మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ రూపేణా రూ.1842 కోట్లు విడుదల చేశామని, అలాగే పెట్టుబడి నిధి కింద గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.4972 కోట్లు విడుదల చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 9 లక్షల మహిళా సంఘాల పని తీరును ముఖ్యమంత్రి సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మహిళా సంఘాల పనితీరు బాగా ఉన్నందువల్ల వారిక ప్రోత్సాహకంగా రూ. 700 కోట్ల వడ్డీ రాయితీని ప్రకటించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా అమలు అవుతున్న ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, పండ్లతోటలు, ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్షించారు. మహిళలంతా ముందుకు వచ్చి ప్రభుత్వ పరంగా అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఇదిలా ఉంటే పెట్టుబడి నిధి, వడ్డీ రాయితీ, మిగిలిన బకాయిలను కూడా విడతల వారీగా త్వరలో విడుదల చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఆర్థిక శాఖ, సెర్ప్ తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.**